క్లుప్తంగా

రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు


కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ తిమ్మారెడ్డి

బనగానపల్లె: సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవని సీఐ తిమ్మారెడ్డి, ఎస్ఐ రామిరెడ్డి అన్నారు. బనగానపల్లె పోలీస్‌స్టేషన్‌లో శనివారం సోషల్ మీడియా సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికల సంఘం నియమావళికి లోబడి వ్యవహరించాలని సూచించారు. రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్‌లు పెట్టడడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా అలాంటి పోస్టులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంత

సంజామల: ఆడపిల్లలను చదివిస్తే అన్ని రంగాల్లో రాణించగలరని.. వారికి మంచి భవిష్యత్తును ఇచ్చిన వారవుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంత అన్నారు. మండల పరిధిలోని ఆకుమల్ల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం భేటీ బచావో–బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల తల్లులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేసి వారి భవిష్యత్తును నాశనం చేయవద్దని కోరారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని సూచించారు.

గుండెపోటుతో పశు వైద్యుడు మృతి


గిరి ప్రసాద్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ బుగ్గన


బేతంచెర్ల: మండల పరిధిలోని శంకరాపురం గ్రామానికి చెందిన పశువైద్యుడు గిరి ప్రసాద్(46) గుండెపోటుతో మృతి చెందాడు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి గిరిప్రసాద్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శశిభూషణ్, విజయ్‌కుమార్


డోన్ టౌన్ : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్, భారత గ్యాస్ డీలర్, విజయ గ్యాస్ అధినేత రాజా విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శనివారం భారత్‌గ్యాస్ కంపెనీ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్ శశిభూషణ్, డీలర్ రాజా విజయ్‌కుమార్ ప్రారంభించారు.

వాహనాల తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ రమేష్ రెడ్డి

సంజామల: మండల పరిధిలోని ఆకుమళ్ల–ముక్కమళ్ల రోడ్డులో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయ సమీపాన ఎస్ఐ రమేష్ రెడ్డి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. రికార్డులు సరిగాలేని 25 వాహనాలపై జరిమానా విధించారు. ఎన్నికల కోడ్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

వ్యక్తి మృతి


మృతి చెందిన చిన్న మద్దయ్య(50)

డోన్ రూరల్ : మండల పరిధిలోని సొంపురం గ్రామంలో శనివారం జరిగిన గొడవలో చిన్న మద్దయ్య (50) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు...గ్రామంలో ప్రతి రోజు మృతుని అన్న పెద్దమద్దయ్య నీటి సరఫరా చేస్తుంటాడు. అదేగ్రామానికి చెందిన వడ్డె వెంకటేశ్వర్లు మా కాలనీకి ఎందుకు నీరు వదలడం లేదని పెద్ద మద్దయ్యతో గొడవ పడ్డాడు. వారిని విడిపించడానికి వెళ్లిన చిన్న మద్దయ్య తోపులాటలో కిందపడడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు వివరించారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన సీఎం జగనన్న
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి


మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,


వైఎస్సార్‌సీపీలో చేరిన కోటవీధి యువకులు

అవుకు: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతనిస్తూ పాలన సాగించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. మండల కేంద్రం అవుకులోని కోట పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబులరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రాథ్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి తదితరులతో కలిసి కోటవీధిలో విస్తృతంగా పర్యటించారు. వీరికి కోట ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోమారు సీఎం చేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిలిచిందన్నారు. మీకు మేలు జరిగింటేనే ఓటు వేయండని డైరెక్టుగా ప్రజలను కోరిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అన్నారు. ప్రతి కుటుంబానికి సీఎం జగన్ మేలు చేసినందునే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఓర్వలేక టీడీపీ బ్యాచ్ పనిగట్టుకొని బురదజల్లుతుందని మండిపడ్డారు. వలంటీర్లు అందిస్తున్న నిస్వార్థ సేవలను అడ్డుకునేందుకు కుట్రలు పన్నిన చంద్రబాబు పింఛన్‌దారులు పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదని ధ్వజమెత్తారు. పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు సచివాయాలకు వచ్చేందుకు పడరానిపాట్లు పడుతున్నారని, పింఛన్‌దారుల తిరుగుబాటును రానున్న ఎన్నికల్లో చంద్రబాబు చవిచూస్తారన్నారు. పేదల ఇళ్ల పట్టాలు అడ్డుకున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి కోర్టు చెంపచెల్లుమనిపించిందని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని కోటవీధికి చెందిన యూత్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. తదనంతరం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నాయకులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికలపై చర్చించి దిశానిర్దేశాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, నంద్యాల జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేగు వెంకటేశ్వర్లు, అవుకు పట్టణ బలిజ సంఘం అధ్యక్షుడు రామన్న, నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, వాయునంద గౌడ్, మద్దిలేటి గౌడ్, వేటూరి రమ, నీరుకట్టు కిట్టు, మామిళ్ల సుబ్బన్న, వలి, నాగశేషు, పురుషోత్తంనాయుడు, లక్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

21వార్డులో కమిషనర్ స్పెషల్ డ్రైవ్

డోన్ టౌన్ : పట్టణంలోని 21వ వార్డు పరిధిలోని టీచర్స్‌కాలనీ, శ్రీరాంగనర్ ,సుందర్‌సింగ్ కాలనీల్లో శనివారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరామ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయా కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సరఫరా, మురిగు కాల్వల్లో పూడిక తొలగింపు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని కమిషనర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కార చర్యలు చేపడుతామన్నారు. ఈయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, ఏఈ సురేష్ తదితరులు ఉన్నారు.

ఉడుములపాడులో చలివేంద్రం ఏర్పాటు

డోన్ రూరల్ : మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామంలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాదిగ యూత్ కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి నేపథ్యంలో తమవంతుగా ప్రజల దాహం తీరుస్తూ సేవ చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరికృష్ణ, కొమ్ముదస్తగిరి, కుంకుమ పోగు మధుచంద్ర, సునీల్, పులిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరినవారితో కాటసాని మేధశ్రీరెడ్డి

కోవెలకుంట్ల: స్థానిక మేదరివీధికి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోడలు మేధ శ్రీరెడ్డి రంగరాజుపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన రాణి, లింగమ్మ, లావణ్య, మాధవి, కె. జ్యోతి, నాగార్జున, శివ, ప్రసాదు, జ్యోతి, రమేష్, పవన్‌తోపాటు మరో నాలుగు కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరగా వారికి మేధశ్రీరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్ఐసీ రామసుబ్బారెడ్డి, నాగేషారెడ్డి, మహేశ్వరరెడ్డి, దశరథరామిరెడ్డి, శ్రీనివాసనాయక్, ధనికొండ నాగేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, జగన్‌మోహన్‌రెడ్డి, ప్రసాదు తదిరులు పాల్గొన్నారు.

కూటమి ఓటమి తథ్యం


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కర్రా గిరిజ, కాటసాని ఓబులరెడ్డి, మేధాశ్రీరెడ్డి, ప్రణీతారెడ్డి

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటమి తథ్యమని ఏపీ ఐడీసీ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, కోడలు మేధాశ్రీరెడ్డి, కుమార్తె ప్రణీతా రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్ల పట్టణంలోని రంగరాజుపేట, సంతమార్కెట్, సంతపేట తదితర కాలనీల్లో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ గోపిరెడ్డి వెంకటలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ తదితరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి గడిచిన ఐదేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నాయకులు గువ్వల రామకృష్ణారెడ్డి, అక్బర్‌బాష, సుధాకర్‌రెడ్డి, రమేష్, డీసీ ఉసేన్, గజ్జెలరెడ్డి, పెద్దిరెడ్డి, ప్రసాదు, చిన్న పెద్దిరెడ్డి, మీనాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ న్యాయం జరిగింది... ఆదరించండి


ఆర్ఎస్ రంగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి, బుగ్గన నాగభూషణం రెడ్డి


బుగ్గానిపల్లెలో మహిళకు అభివాదం చేస్తున్న చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరిగిందని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలువాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సర్పంచ్ గుమ్మగాల్ల రాజు, ఎంపీటీసీలు నాగ శేషు, వెంకటల క్ష్మమ్మ, మాజీ సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఆయన కోరారు.

బుగ్గానిపల్లె గ్రామంలో...

బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లెలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మధు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలతో పాటు గ్రామంలో జరిగిన అభివృద్ధిని వారు ప్రజలకు వివరించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి బుగ్గన డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు, నాగేశ్వర్‌రెడ్డి, మద్దయ్య, రామచంద్రుడు, రంగస్వామి, మధు, బోయపేట హరి, రాజు, మల్లీ ,జశ్వంత్, రాఘువేంద్రరెడ్డి, పవన్, సత్యం రెడ్డి, తిమోతి, మద్దిలేటిస్వామి, శేఖర్, మోహన్‌రెడ్డి, నాగేశ్వరావు, గూటుపల్లె సర్పంచ్ శ్రీరాములు పాల్గొన్నారు.

మంచి చేసిన సీఎం జగన్‌కు అండగా నిలవాలి


ప్రజలకు అభివాదం చేస్తున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె రూరల్ : ప్రతి కుటుంబానికి మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలువాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని క్రిష్ణగిరి, చెర్లోకొత్తూరు గ్రామాల్లో ఎంపీపీ మానసవీణ, సర్పంచ్ ఒంటెద్దు సుజాత తదితర నాయకులతో కలిసి కాటసాని జయమ్మ విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఆమె ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచాబ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు ఒంటెద్దు చిన్నప్పరెడ్డి, మాధవరెడ్డి, ఒంటెద్దు పాపిరెడ్డి, నీలిసురేంద్ర, మాజీ సర్పంచ్ నాగేష్, శివరామిరెడ్డి, ఈశ్వర్‌నాయక్, నీలిప్రసాద్, నీలి మద్దిలేటి, చాకలి లక్ష్మయ్య, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత ఔదార్యం


నీరు పట్టుకుంటున్న మహిళలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తిమ్మనాయినపేటలో నాలుగు రోజుల క్రితం మంచినీటి పథకానికి చెందిన మోటార్ కాలిపోవడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కాలనీలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత శేషఫణిస్వామి ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఔదార్యం చూపారు. తన ఇంటి వద్ద ఉన్న సొంత బోరులో నుంచి నాలుగు రోజుల నుంచి చుట్టు పక్కల కాలనీ వాసులకు నీటి సరఫరా కల్పిస్తున్నారు. మానవతా దృక్పథంతో కాలనీ వాసులకు నీటి కష్టాలు తీర్చడంతో ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు కుట్రతోనే పింఛన్ కష్టాలు

- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి


మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ పాలనలో 55 నెలలుగా ఇంటి వద్దే వలంటీర్ల చేతుల మీదుగా పింఛన్ సొమ్ము అందుకుంటున్న లబ్ధిదారులు చంద్రబాబు కుట్రల మూలంగా కష్టాలు పడుతున్నారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం కొలిమిగుండ్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డుపెట్టుకొని వలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణీ చేయరాదని ఎన్నికల కమిషన్‌కు పిటిషన్ వేసి కుతంత్రాలకు పాల్పడ్డారన్నారు. పింఛన్ల పంపిణీ కొత్త కార్యక్రమం కాదని తెలిసినా ఉద్దేశపూర్వకంగానే కుట్రలు పన్నారని విమర్శించారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులు సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకునేందుకు చాలా కష్టాలు పడుతున్నారన్నారు. ఎండల తీవ్రత కారణంగా పింఛన్ల కోసం వెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా 33 మందికి మృతికి చంద్రబాబు కారణమయ్యారని మండిపడ్డారు. చాలా మంది కూలీ పనులకు పోయేవాళ్లు పింఛన్‌ల కోసం పనులు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. బాబు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలకు పాల్పడినా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, వైస్ ఎంపీపీ క్రిష్ణారెడ్డి, నాయకులు రామసుబ్బయ్య, తిరుపంరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

ప్యాపిలి: పట్టణంలోని నాలుగు సచివాలయాల పరిధిలో పని చేస్తున్న 15 మంది వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ మేరకు వారు స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ సాయి మనోహర్‌కు రాజీనామా పత్రాలను సమర్పించారు. అనంతరం వలంటీర్లు ఇమాం హుసేన్, దాదా ఖలందర్, మహేశ్, నాగరాజు, సురేశ్, షకీల, ప్రేమ కుమారి, హరిష్ కుమార్ తదితరులు మాట్లాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించేందుకు తాము వలంటీర్లుగా బాధ్యతలు తీసుకున్నామన్నారు. అయితే కొన్ని రాజకీయ పార్టీల నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం తమపై నిందలు వేస్తున్నారని, దీంతో మనస్తాపానికి గురై రాజీనామా చేసినట్లు తెలిపారు.

బనగానపల్లె రూరల్ : మండలంలోని పసుపల గ్రామ సచివాలయం పరిధిలో 11 మంది వలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఎస్వీ సుబ్బమ్మకు ఎం మదనగోపాల్, ఎం మురళీధర్‌రెడ్డి, సి రాజశేఖర్, ఎం మమత, బాల దస్తగిరి, బి సునీత, బి పుణ్యవతి, ఆర్ బ్రహ్మయ్య, రామమోహన్, వై నాగసుధ, శ్రవణి రాజీనామా పత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

అవుకు: మండల పరిధిలోని రామాపురం గ్రామ సచివాలయ పరిధిలో పని చేస్తున్న 13 మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ప్రేమ్‌కుమార్, రాజేష్, నరసింహుడు, పెద్ద చెన్నప్ప, మేకల శేఖర్, వెంకట శివప్రసాద్, శివయ్య, ప్రశాంత్, శివ భాస్కర్, గోపాల్ క్రిష్ణ, కళ్యాణ్, రామక్రిష్ణ, రారాజు ఎంపీడీఓ మల్‌రెడ్డికి రాజీనామా పత్రాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెబుతామని వలంటీర్లు హెచ్చరించారు.

చెన్నకేశవుడికి ప్రత్యేక పూజలు

అవుకు: మండల పరిధిలో వెలసిన భూలక్ష్మీ సమేత చెన్నకేశవ స్వామిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం దర్శించుకున్నారు. తనయుడు కాటసాని ఓబులరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు రామన్న, వాయునందగౌడ్, ముక్కమళ్ల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న రాజేష్

డోన్ టౌన్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని 5,6 వార్డులలో చైర్మన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. డోన్‌ను మోడల్ నియోజకవర్గాంగా తీర్చిదిద్దిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, నగేంద్ర, మహేశ్వరరెడ్డి, వెంకట్రాముడు, సుంకన్న కురుకుంద పద్మావతి, కటికె వేణు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, నాయకులు కురుకుంద హరి, ఆర్ఈ రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్యాపిలి: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోదొడ్డి కృష్ణమూర్తి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, జంగం చంద్రశేఖర్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని పీఆర్ పల్లి గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకుని నవరత్నాలు పథకాలను రూపకల్పన చేశారని తెలిపారు. దీంతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు బోరెడ్డి రాము, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహారెడ్డి, ప్రేమసాగర్ రెడ్డి, పర్వతం వాసురెడ్డి, మధు, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పూజారి శ్రీనివాసులు, కొండయ్య, పాండు, రామ్మూర్తి, బోరెడ్డి కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, గండికోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి మంత్రి బుగ్గనను గెలిపించాలి


మహిళలతో మాట్లాడుతున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

డోన్ రూరల్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మూడవ సారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కుమారుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని యు.కొత్తపల్లి, సీసంగుంతల గ్రామాలలో శనివారం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. గతంలో ఏ నాయకుడు డోన్‌ను ఇంత అభివృద్ధి చేయలేదన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, జరిగిన అభివృద్ధిని గమనించి బుగ్గనకు అండగా నిలువాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, మండల యూత్ విభాగం అధ్యక్షుడు చిరంజీవి, మండల కోఆప్షన్ మెంబర్ హుసేన్, సర్పంచ్‌లు విద్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ నిల్వను గుర్తించండి

- డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య


సెబ్ కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

డోన్ రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్థావరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషన్‌నర్ నాగమద్దయ్య ఆదేశించారు. ఆయన శనివారం డోన్ పట్టణంలోని సెబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలో సెబ్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు ముగిసే వరకు అవిశ్రాంతంగా పనిచేయాలన్నారు. అనధికార మద్యం అమ్మకాలు, నాటు సారా తయారీపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పాత నేరస్తులను బైండోవర్ చేయాలని, నేర ప్రవృత్తి మానుకోని వ్యక్తులపై పీడీ చట్టం ప్రయోగించండం, జిల్లా బహిష్కరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సెబ్ సీఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్ఐ సోమశేఖర్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.